ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారము, డిసెంబర్ 8, 2009

13 వ శా. స. III సమావేశము, వాల్యూం -- VI నంబరు -- 2

శక సంవత్సరము - 1931, అగ్రహాయణ - 17

## TUESDAY, THE 8th DECEMBER, 2009

13 L.A. III SESSION, VOL-- VI No. - 2

**17** - Agrahayan, 1931 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**
**(3వ సమావేశము : 2వరోజు)**

**మంగళవారము, డిసెంబరు 8, 2009**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

# విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

i. వాయిదా తీర్మానముల గురించి

ii. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై తీర్మానం ప్రవేశపెట్టటం గురించి

**2.** సభా కార్యక్రమము

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై తీర్మానం ప్రవేశపెట్టటం గురించి(కొనసాగింపు)

**3.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వ్రాగ్రూప సమాధానములు(అనుబంధము)

**4.** ˜సభా కార్యక్రమము

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై తీర్మానం ప్రవేశపెట్టటం గురించి(కొనసాగింపు)

**5.** సభా సమక్షంలో ఉంచిన పత్రములు

**6.** **సభా సమక్షములో పెట్టిన పత్రములు**

**7.** ప్రకటన

డా.జె.గీతారెడ్డిగారిని సభా నాయకులుగా నియమించడం గురించి

**8.** సంతాప ప్రతిపాదనలు

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యుల మృతి పట్ల

**9.** సభా కార్యక్రమము

కార్యక్రమ పట్టికలో చేర్చబడిన అంశాలను చర్చించడం గురించి

**&&&&&&&&&**

## సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

### సభా కార్యక్రమము

### i. వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER :1. Adjournment Motion given notice of by Sri G. Muddukrishnama Naidu Garu and others regarding the problems of farmers due to erratic supply of power and improper supply of transformers and other equipment is disallowed.

2. Adjournment motion given notice of by Sri B. Satyananda Rao Garu and others regarding the alleged lathi charge on the students of Osmania University is disallowed.

3. Adjournment motion given notice of by Sri Etala Rajender Garu and others regarding the need to adopt a unanimous resolution for formation of separate state of Telangana is disallowed.

4. Adjournment motion given notice of by Sri G. Mallesh Garu and others regarding the growing unrest in Telangana Region including fast of Sri K. Chandrasekhar Rao is disallowed.

5. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the need to adopt a resolution requesting the Central Government to bring forward legislation for formation of separate State of Telangana is disallowed.

Question No. 1 (845)

( Interruptions from TRS members)

**శ్రీ టి. హరీష్ రావు(సిద్ధిపేట) : మొత్తం రాష్ట్రం అంతట కూడా చూస్తూ వుంటే ఏమిటి సార్? ఈ అసెంబ్లీ ప్రజల కోసమా, ఎవరి కోసం సార్?**

శ్రీ ఈటెల రాజేందర్(హుజూరాబాద్): 30 మంది చనిపోయారు సార్ ఇప్పటికి.

( తెలంగాణా శాసన సభ్యులు క్రింది విధంగా రాసిన ప్ల కార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ సభా కార్యక్రమములకు అంతరాయం కలుగజేయసాగారు )

‘ దత్త పుత్రుల పాలన వద్దు, తెలంగాణాకు స్వయంపాలన ముద్దు ’

‘ మంత్రి పదవి కావాలా, మాతృ భూమి కావాలి ’

‘ కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానం ప్రకారం తెలంగాణా రాష్ట్రం వెంటనే ఏర్పాటు చేయాలి ’

‘ అసెంబ్లీలో తెలంగాణా తీర్మానం ప్రవేశపెట్టాలి, జై తెలంగాణా, జై జై తెలంగాణా ’

MR. SPEAKER:-I will not allow anybody. The House is adjourned for 15 minutes.

(The House adjourned at 9-07 a.m.for l5 minutes.)

ఉ.9.40

(The House re-assembled at 9.47 AM with Hon'ble Speaker in the Chair)

## 2. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై తీర్మానం ప్రవేశపెట్టటం గురించి

( ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER: Please resume your seats.

(టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దనే ఉండి 'జై తెలంగాణా', ''జై జై తెలంగాణా'' అంటూ నినాదాలు చేయసాగారు)

Please resume your seats.

( INTERRUPTIONS)

మీరు వెల్‌లో ఉండి ఒత్తిడి చేస్తే మైక్ ఇవ్వను. I will not give the mike to anyone. ఏ పార్టీ సభ్యులైనా వెల్ వద్దకు వస్తే మైక్ ఇవ్వను. మీరు వెళ్ళి మీ సీట్లలో కూర్చోండి then I will consider.

(టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దనే ఉండి 'జై తెలంగాణా', ''జై జై తెలంగాణా'' అంటూ నినాదాలు చేస్తూనే ఉన్నారు)

Please sit down. Your leader is asking for the mike. You Please sit down then I will consider.

(టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దనే ఉండి "తెలంగాణా పై తీర్మానం ప్రవేశపెట్టాలి' అంటూ నినాదాలు చేయసాగారు)

I request the Members to please sit down. దయచేసి మీ సీట్ల దగ్గరకు వెళ్ళండి. Please resume your seats.

(Continued interruptions)

మీకు ఎన్నిసార్లు అపీల్ చేసినా, ఈ హౌస్‌ని నడవనివ్వకుండా చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. దయచేసి మీ సీట్ల దగ్గరకు వెళ్ళండి. అప్పుడు మాట్లాడదాము.

(Continued interruptions)

The House is adjourned for half an hour.

(The House adjourned at 9.50 AM)

ఉ.11.10

(THE HOUSE RE-ASSEMBLED AT 11-10AM WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)

## సభా కార్యక్రమము

## ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై తీర్మానం ప్రవేశపెట్టటం గురించి(కొనసాగింపు)

(తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన శాసనసభ్యులు స్పీకర్ పోడియం వద్దనే ఉండి నినాదాలు చేయసాగారు)

('మంత్రి పదవులు కావాలా, మాతృభూమి కావాలా", " అభివృద్ధి మా పౌరహక్కు, తెలంగాణ మా జన్మ హక్కు" అని రాసి ఉన్న ప్లకార్డులు చేతబూని" జై తెలంగాణ, జై జై తెలంగాణ" అని నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER : Please resume your seats.

(తెరాస సభ్యులు నిరంతరాయంగా నినాదాలు చేయసాగారు)

Please resume your seats. Please resume your seats.

(Interruptions)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు

MR.SPEAKER : Question Nos. 1(845), 3(826) and 4(829) are postponed. All the remaining Questions are deemed to have been answered(అనుబంధము)

## సభా కార్యక్రమము

## ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై తీర్మానం ప్రవేశపెట్టటం గురించి(కొనసాగింపు)

(తెరాస సభ్యులు నిరంతరాయంగా నినాదాలు చేయసాగారు)

MR. SPEAKER: Please resume your seats. This is not proper. This is not proper.

(అంతరాయం)

This is not proper. This is not proper. This is not proper.

(Interruptions)

Please resume your seats. This is not proper. This is not proper.

(Interruptions)

Please resume your seats. Please resume your seats. I will give you mike. Please resume your seats. Please resume your seats first.

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు స్పీకర్ పోడియం నుంచి తిరిగి తమ తమ సీట్లకు వెళ్లారు)

All the Papers included in the Agenda are deemed to have been laid or placed on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. Greater Hyderabad Municipal Corporations (Amendment) Ordinance, 2009:

"A copy of the Greater Hhyderabad Municipal Corporations (Amendment) Ordinance, 2009 (A.P. Ordinance No. 4 of 2009) as required under Clause 2 (a) of article 213 of the Constitution of India."

2. A.P. Excise (Amendment) Ordinance, 2009:

"A copy of the Andhra Pradesh Excise (Amendment) Ordinance, 2009 (A.P. Ordinance No. 5 of 2009) as required under Clause 2 (a) of article 213 of the Constitution of India."

3. A.P. Sports Authorities (Amendment) Ordinance, 2009:

"A copy of the Andhra Pradesh Sports Authorities (Amendment) Ordinance, 2009 (A.P. Ordinance No. 6 of 2009) as required under Clause 2 (a) of article 213 of the Constitution of India."

4. 36th Annual Report of A.P. State Trading Corpn. Ltd., for 2005-06:

"A copy of the 36th Annual Report of the Andhra Pradesh State Trading Corporation Limited for the year 2005-2006, as required under Section 619-A (3) of the Companies Act, 1956."

5. 32nd Annual Report of A.P. State Seeds Development Corpn Ltd., for 2008-09:

"A copy of the 32nd Annual Report of the Andhra Pradesh State Seeds Development Corporation Limited for the year 2008-09, as required under Section 619-A (2) of the Companies Act, 1956."

## సభా సమక్షంలో పెట్టిన పత్రములు

BAC decisions taken in its meeting held on 7.12.2009:

"A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 7th December, 2009."

MR. SPEAKER: I have got some announcements and condolence motions.

## ప్రకటన

### డా.జె.గీతారెడ్డిగారిని సభా నాయకులుగా నియమించడం గురించి

Ref: Regarding appointment of Leader of the House.

MR. SPEAKER: First thing. రాష్ట్ర ముఖ్యమంత్రిగారు గౌరవనీయులు డా.జె.గీతారెడ్డిగారిని ఫ్లోర్ లీడర్‌గా నియమించడం జరిగింది.

(అధికార పక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

I have got some condolence motions.

## సంతాప ప్రతిపాదనలు

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యుల మృతి పట్ల

MR. SPEAKER: "This House places its deep sense of sorrow at the demise of Sri Moghal Saifulla Baig, former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its sympathy to the Members of the bereaved family."

Sri Moghal Saifulla Baig represented Pileru Assembly Constituency, Chittoor district during 1972 and 1978. He served as Chairman to the Planning and Development Board, Rayalaseema. He rendered enormous services for the development of his Constituency.

He expired on 10th September, 2009.

(2) "This House places its deep sense of sorrow at the demise of Sri E.V. Gopal Raju, former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its sympathy to the Members of the bereaved family."

Sri E. V. Gopal Raju represented Puttoor Constituency, Chittoor district from 1972 to 1978 and Nagari Assembly Constituency, Chittoor district during 1983. He served as Minister for Endowments in the Cabinet of Sri Nadendla Bhaskar Rao. He rendered enormous services for the development of his Constituency.

He expired on 15th September, 2009.

(3) "This House places its deep sense of sorrow at the demise of Sri Marisharla Venkata Raminayudu, former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its sympathy to the Members of the bereaved family."

Sri Mariisharla Venkata Raminayudu represented Parvathipuram Assembly Constituency, Vizianagaram district during 1967-72, 1983-85 and 1985-89. He rendered enormous services for the development of his Constituency.

He expired on 15th September, 2009.

(4) "This House places its deep sense of sorrow at the demise of Sri Keesara Jithendar Reddy, former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its sympathy to the members of the bereaved family."

Sri Keesara Jithendar Reddy represented Huzurnagar Assembly Constituency, Nalgonda district during 1972-78. He rendered enormous services for the development of his Constituency.

He expired on 25th September, 2009.

Let us observe silence for two minutes as a mark of respect to the departed souls.

(The House then stood in silence for two minutes as a mark of respect to the departed souls.)

MR. SPEAKER: Now, Minister for Legislative Affairs.

## సభా కార్యక్రమము

### కార్యక్రమ పట్టికలో చేర్చబడిన అంశాలను చర్చించడం గురించి

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రెవిన్యూ శాఖమంత్రి): అధ్యక్షా, నిన్న మీ అధ్యక్షతన జరిగిన బీఏసీలో ప్రధానంగా షార్ట్ డిస్కషన్స్ గురించి అని పక్షాలవారు అంగీకరించిన అంశాలను మీరు ఈరోజు అజెండాలో చేర్చారు. అన్ని పక్షాలవారు ఇచ్చిన వాయిదా తీర్మానాలను మీరు అనుమతించలేదు. ఆ తరువాత అదే అంశంమీద పట్టుబట్టి సభను నడవకుండా చేయడం కంటె ఈరోజు అజెండాలో ఉన్నటువంటి అంశాలను చర్చించుకుందాం. నిన్న బీఏసీలో అన్ని పక్షాలవారు అంగీకరించిన అంశాలపై చర్చ జరుపుకోవడానికి సహకరిస్తే బాగుంటుందని మా పార్టీ తరపున సభకు, మీద్వారా అన్ని పక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు సభను జరగనివ్వండి. ఇవాళ వారు డిమాండ్ చేస్తున్న అంశాలలో వాయిదా తీర్మానాలను తిరస్కరించిన తరువాత వాటిపై చర్చ జరగాలని పట్టుబట్టడం అంత సమంజసంగా లేదని నా అభిప్రాయం.

శ్రీ టి.హరీశ్‌రావు : తెలంగాణ ప్రజల ప్రాణాలు పోతుంటే మీ ప్రభుత్వానికి, మీకు లెక్క లేదు.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, గత పది రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా నలభై మంది చనిపోవడం కంటె ప్రాధాన్యమున్న అంశం ఇంకొకటి ఉందా? ఎక్కడికక్కడ ప్రజా జీవనం అంతా అస్తవ్యస్తంగా మారిన సందర్భంలో మొత్తం తెలంగాణ ప్రజానీకం కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడేవరకు ఈ ఉద్యమం ఆగదని చెపుతూ, హెచ్చరించడమే కాకుండా కేసీఆర్‌గారు గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ప్రజాస్వామ్యబద్ధంగా తెలంగాణ ఉద్యమం నడిపిన చరిత్ర మీకు, ఈ సభకు తెలుసు. జరిగిన పరిణామాలను ఈ సభకు మరలా వివరించాల్సిన అవసరం లేదు.

MR. SPEAKER: Rajender garu, I have to make this House function according to the BAC decisions. బీఏసీలో నిర్ణయం తీసుకున్నాం.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, నన్ను రెండు నిమిషాలు మాట్లాడనివ్వండి. దయచేసి ఇంటరప్ట్ చేయకండి.

మిస్టర్ స్పీకర్ : బీఏసీలో తీసుకున్న నిర్ణయాలలో మీరు తెలంగాణ అంశంపైన చర్చ పెడదామంటే అంగీకరించి మూడవ అంశంగా పెట్టడానికి అన్ని పక్షాలవారు అంగీకరించారు. మొట్టమొదటి అంశంగా కరవు, వరదల గురించి చర్చిద్దామని అపుడే నిర్ణయించడం జరిగింది. Let us go on to the first subject.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, ఎపుడో వచ్చిన వరదలు ముఖ్యమా? రోజు రోజుకూ తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న ఉద్యమం గురించి మీకు తెలుసు. సికింద్రాబాద్ నుంచి న్యూఢిల్లీ రైల్వే రూటులో ఇరవై గంటల పాటు మొత్తం జీవనం స్తంభించిపోయింది. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నలభై ఎనిమిది గంటల బంద్‌కు పిలుపు ఇస్తే తెలంగాణ వ్యాప్తంగా చీమ చిటుక్కుమనకుండా బంద్ జరిగింది. తెలంగాణ ప్రాంతంలోని అడ్వకేట్లు అందరూ రోడ్లమీదకు వచ్చారు.

MR. SPEAKER: Rajender garu, we are not talking about the outside situation. సభను సజావుగా జరపడానికి మనం ఏమి చేయాలి?

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, విశ్వవిద్యాలయాలు అట్టుడికిపోతున్నాయి. ఇంతకంటె ప్రధానమైన అంశం ఇంక ఏమి ఉంటుంది?

మిస్టర్ స్పీకర్ : రాజేందర్‌గారూ, ఒక్క నిమిషం. బీఏసీలో మొత్తం 295 మంది సభ్యుల రెప్రజెంటేటివ్స్ ఉంటారు. వారు నిర్ణయించే అంశాలను బట్టి అజెండా నిర్ణయం జరుగుతుంది. ఇపుడు సభలో ఏమి జరగాలనేది బీఏసీలో నిర్ణయించడం జరిగింది. దానిని బట్టి సభను నేను నడపాలి. ఆ నిర్ణయాలకు అనుగుణంగా సభ జరగాలి. Your issue is very important. Every party, every issue is very important. ప్రయారిటీలను మీరు ఫిక్స్ చేయాలి. మీరు ఫిక్స్ చేసిన ప్రయారిటీస్ ప్రకారం సభ జరుగుతుంది. నిన్న బీఏసీలో కరవు, వరదల గురించి ఫిక్స్ చేశారు. దానిని బట్టి షార్ట్ డిస్కషన్ పెట్టడం జరిగింది. మీరు లేవనెత్తిన అంశం తక్కువ ప్రాధాన్యత గల అంశమని ఎవరూ చెప్పడంలేదు. ప్రతి పార్టీకి వారి, వారి ఎజెండా ఉంటుంది, పాలసీ ఉంటుంది, డైరక్షన్ ఉంటుంది. దానిని బట్టి సభ సజావుగా మనకున్న టైంలో జరగాలనేది నా రిక్వెస్ట్.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, ఇంతకంటె తీవ్రమైన అంశం ఈ సభకు ఉందా? మీరు చెప్పండి. తెలంగాణ ప్రజానీకమంతా ఆందోళన చెందుతుంది. తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర సమితి మాత్రమే లేదు. తెలంగాణ ప్రాంతంలో అన్ని పార్టీలకు చెందిన శాసనసభ్యులున్నారు.
ఉ.11.20

నేను ఒకటే డిమాండు చేస్తున్నాను. Yes, తెలంగాణా ప్రాంతంలో వున్న శాసనసభ్యులకు ఇది అవసరం లేదని మీరు భావిస్తున్నారా అధ్యక్షా? వాళ్లను చెప్పమని చెప్పండి. ఒక పార్లమెంటు సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర సమితికి సంబంధించిన ఉద్యమనేత ..

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడూ.. ఈ హౌసును సజావుగా నడిపేందుకు మీరు సజెషన్స్ ఇవ్వండి రాజేందర్ గారూ..

శ్రీ ఈటెల రాజేందర్ : తెలంగాణ రాష్ట్ర సమితికి సంబంధించిన ఉద్యమనేత గత తొమ్మిది రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ వుంటే, ఆ అంశం మీద నిన్న రాత్రి మీటింగ్ పెట్టి, ఆ మీటింగ్‌లో అన్ని రాజకీయపక్షాలు కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అభ్యంతరం లేదని చెప్పి ఒక గొప్ప తీర్మానం చేసిన తరువాత కూడా, ఈ సభకి ఆ అంశాన్ని చర్చించడంలో వున్నటువంటి అభ్యంతరాలేమిటో...

మిస్టర్ స్పీకర్ : చూడండి.. ఒక్కటండీ. మీరు తీర్మానం పెట్టేది, డిస్కషన్స్ ఇవన్నీ కూడా ప్రభుత్వానికీ, మీకూ సంబంధించినది. నేను ఈ హౌస్‌ను రూల్స్, రెగ్యులేషన్స్, బిఏసీ డెసిషన్స్ ప్రకారం నడపాలి. బిఏసీ డెసిషన్స్ ప్రకారం నిన్న ఫ్లడ్స్ అండ్ డ్రౌట్స్ అని చెప్పాము. దాన్నిబట్టి నడవనివ్వండి. ఇప్పుడు మీరు స్టాల్ చేసినందువల్ల, you are losing valuable time. ప్రజాసమస్యలను చర్చించేందుకు మీ టైం కోల్పోతున్నారు. కాబట్టి, నా రిక్వెస్టు ఏమంటే .. మీరు బిఏసీలో కూడా రిక్వెస్టు చేసారు. ప్రభుత్వం వుండింది, అపోజిషన్ వాళ్లు వున్నారు. అందరూ వాళ్ల ఒపీనియన్స్ స్పష్టంగా తెలియజేసారు. మీకు బయట జరిగిన మీటింగ్‌తో నాకు సంబంధం లేదు. నా ముందర జరిగిన మీటింగ్‌లో స్పష్టంగా బిఏసీలో నిర్ణయం చేయడం జరిగింది.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, ఇవాళ నాలుగు కోట్ల మంది ప్రజల యొక్క ఆత్మగౌరవం కోసం జరుగుతున్న ఉద్యమం గురించి ఈ సభ చర్చించకపోతే ఈ సభకు ఏం శాంక్టిటీ వుంది? రెండవది.. పది రోజులుగా మొత్తం ఎక్కడా కూడా ఫంక్షన్ చేయడం లేదు. ప్రజా జీవనం అంతా కూడా ప్యారలైజ్ అయిపోయింది. అయినా ఈ సభకు పట్టింపు లేదా అని అడుగుతున్నాను. ఇవాళ విశ్వవిద్యాలయాలు మొత్తం రక్తసిక్తమైపోతున్నాయి. విశ్వవిద్యాలయాలు కూడా పోలీసు కాల్పుల్లో కాలిపోతూవున్నాయి...(మైకు కట్ చేయబడింది)

MR. SPEAKER : Rajender Garu, please. I think you have expressed your opinion. Let's go on to the subject.

(ఈ దశలో తె.రా.స. గౌ. సభ్యులు శ్రీ టి. హరీష్‌రావు గారు మైకు ఇవ్వాలని అభ్యర్థిస్తూ తమ స్థానం వద్ద నిలబడ్డారు)

శ్రీ ఈటెల రాజేందర్ : స్పీకర్ సార్, మైకు కట్ చేయకండి..

MR. SPEAKER: I will run this House in accordance with the BAC decisions. నేను నా సొంత నిర్ణయం తీసుకునేందుకు లేదు. ఒకరు చెప్పిన నిర్ణయం బట్టి ఈ హౌసు నడవదు. బిఏసీలో తీసుకున్న నిర్ణయాలను బట్టే మనం ఈ హౌసును నడుపుతాము. No, No. I fully respect your sentiments and I know the feelings of the people of Telangana. నేను కూడా తెలంగాణాలోనే పుట్టాను, నేనిక్కడ చదువుకున్నాను, నాకు తెలుసు. But, that does not mean .. హౌసును ఏవిధంగానంటే ఆ విధంగా నడిపేదానికి నా వల్ల కాదు. బిఏసీ నిర్ణయాలు బట్టి మనం నడుపుతున్నాము. మీరు ఏదైతే బిఏసీ నిర్ణయంలో ఫ్లడ్స్ అండ్ డ్రౌట్స్ అని డిసైడ్ చేసారో అది నడవనివ్వండి. I think మీ అంశం మూడవ పాయింటుగా లిస్టు పెట్టుకోవడం జరిగింది. లేదూ.. we will list it. We will take it up. ఇప్పుడు హౌసుని డిస్టర్బ్ చేసి, హౌసు సమయాన్ని డిస్టర్బ్ చేసేది మంచిది కాదు. I request you to cooperate and see that the House functions.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా.. ఒక్కటి...

మిస్టర్ స్పీకర్ : రాజేందర్ గారూ..

(తిరిగి గౌ. సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ గారికి మైకు ఇవ్వబడింది)

శ్రీ ఈటెల రాజేందర్ : సార్, నేను ఒక్కటే అడుగుతున్నాను. నిన్న సీఎం గారి అధ్యక్షతన అఖిలపక్షం మీటింగ్ జరిగింది...

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడూ.. అఖిలపక్షం మీటింగ్‌తో నాకు సంబంధం లేదండీ.. మీరు అఖిలపక్షం పెట్టుకోండి, ఏమన్నా పెట్టుకోండి. మీరు ఏం మీటింగ్‌లు పెట్టుకున్నా నాకు సంబంధం లేదు. బిఏసీలో నిర్ణయం తీసుకున్న దాని ప్రకారమే నేను పోతాను. ఈ హౌసును బిఏసీలో నిర్ణయం తీసుకున్న ప్రకారమే నేను నడుపుతాను. అఖిలపక్షం అదంతా outside the House. నాకు గైడెన్స్ ఇచ్చేది బిఏసీలో. మీరు మీ అభిప్రాయాలు స్పష్టంగా బిఏసీలో తెలియజేసారు. మీ అభిప్రాయాలు, మిగతా అందరి అభిప్రాయాలను కూడా తీసుకుని, as per majority మనము డ్రౌట్స్ అండ్ ఫ్లడ్స్ తీసుకుందామని చెప్పాము. మూడవ అంశంగా, మీది లిస్టులో చేద్దామని చెప్పాము, తెలంగాణా అంశం కూడా డిస్కస్ చేస్తామని చెప్పారు. We will take it up.

శ్రీ ఈటెల రాజేందర్ : మా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ గారు తొమ్మిది రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. ఆరోగ్యమంతా కూడా క్షీణించిపోయిందని చెబుతున్నారు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

MR. SPEAKER: Please. Please.

శ్రీ ఈటెల రాజేందర్ : ఆరోగ్యమంతా క్షీణించిందని డాక్టర్లు చెబుతూవున్నారు. ఇంతకంటే, పెద్ద సమస్య ఈ సభకు ఏముంటుంది? రెండవది, అసలు అడ్జార్న్‌మెంట్ మోషన్ ఎందుకిస్తాము అధ్యక్షా? ..

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు, అడ్జార్న్‌మెంట్ మోషన్‌ను రిజెక్ట్ చేయడం జరిగింది. నేను అజెండా ప్రకారమే పోతానని స్పష్టంగా తెలియజేసాను. Please cooperate with the House. Please see that the Agenda is completed. మనమందరం టైం వేస్టు చేసుకుని, మళ్లా టైం లేదు అనుకుంటే it is very difficult.

శ్రీ ఈటెల రాజేందర్ : టైం లేదని మాట్లాడటమేమిటి అధ్యక్షా? మొత్తం మండిపోతూ వుంటే, కాల్చుకుని చచ్చిపోతూ వుంటే, మొత్తం ఎక్కడికక్కడ ఉరేసుకుని చచ్చిపోతూవుంటే.. ఇవాళ...

MR. SPEAKER: Yes, Rajendar Garu, I have given you enough opportunity. Please. Kishen Reddy garu, tell me. Kishen Reddy.

శ్రీ ఈటెల రాజేందర్ : ఇవాళ పోలీసు శాఖలో వున్న క్రిష్ణయ్య జై తెలంగాణ నినాదంతో కాల్చుకుని నినాదాలు ఇస్తూ వుంటే...

MR. SPEAKER: We respect your sentiments. We respect your agitation. We respect KCR fast. నేను కూడా పరామర్శించాను, ఫోన్ చేసి మాట్లాడాను. All that is set aside. But, the House has to run on rules and regulations and BAC decisions. I cannot run the House on one party's views or one party's decisions. అందరి ఒపీనియన్స్ తీసుకుని పని చేయాలి. Yes, Kishan Reddy garu..

శ్రీ జి.కిషన్‌రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, నిన్న బిఏసీ మీటింగ్‌లో కూడా టిఆర్ఎస్‌తోపాటు, భారతీయ జనతాపార్టీ, సీపీఐ పార్టీ కూడా ఈ తెలంగాణాకు సంబంధించిన అంశంపైన చర్చించాలని చెప్పాము. తెలుగుదేశం పార్టీ కూడా తెలంగాణా తీర్మానం మీరు ప్రవేశపెడితే..

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడూ.. ఈ అంశాన్ని మూడవ అంశంగా మనం పెట్టుకున్నాము. ఈ అంశాన్ని మూడవ అంశంగా పెట్టుకుని చర్చ చేస్తామని డిసైడ్ చేసాము..

శ్రీ జి. కిషన్‌రెడ్డి : సార్ ఇప్పుడు రాష్ట్రంలో, లేకపోతే తెలంగాణా జిల్లాల్లో ఏదైతే ఒక ఉద్రిక్త వాతావరణముందో, ఆ వాతావరణాన్ని చల్లార్చవలసిన బాధ్యత రాష్ట్ర శాసనసభ మీద వున్నది. కాబట్టి, ప్రజల నుంచి వస్తున్న స్పందనను గుర్తించి రాష్ట్ర శాసనసభ నుంచి ఆ ప్రజలకు సందేశమివ్వవలసిన అవసరముంది. కాబట్టి, ఈ రెండు సమస్యల తరువాత అది చర్చిస్తామంటే, అప్పటివరకు జరిగేది జరగాల్నా సార్? కాబట్టి, నేను మిమ్మల్ని కోరేది ఒక్కటే.. నిన్న కూడా బిఏసీలో మిమ్మల్ని అడిగాము. దయచేసి, మనందరము ఈ రోజు చర్చించి, ఈ రోజు రాష్ట్ర ప్రజల్లో వున్నటువంటి ఉద్రిక్త వాతావరణాన్ని చల్లార్చాల్సినటువంటి బాధ్యత మన మీద వున్నది. కాబట్టి, ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరేది ఒక్కటే.. వాళ్లను చెప్పమనండి. చర్చ వద్దు. మేం తెలంగాణా ఇస్తామా, ఇవ్వమా, తెలంగాణాకు అనుకూలమా, కాదా వాళ్లను చెప్పమనండి, దీని మీద చర్చ కూడా అవసరం లేదు.

శ్రీ టి. హరీష్‌రావు : స్పీకర్ గారూ.. ఒక్క నిమిషం సార్.. (తమ స్థానం వద్ద నిలబడ్డారు)

(ఈ సందర్భంలో గౌ. సభ్యులు శ్రీ ధర్మాన ప్రసాదరావు గారు మాట్లాడేందుకు తమ స్థానం వద్ద నిలబడ్డారు)

MR. SPEAKER : Yes, Minister for Legislative Affairs.

శ్రీ టి. హరీష్‌రావు : సార్.. ఒక్క నిమిషం..

MR. SPEAKER: Let him finish.

(ఈ దశలో గౌ. సభ్యులు శ్రీ ధర్మాన ప్రసాదరావు గారికి మైకు ఇవ్వబడింది)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇప్పుడు గౌ. సభ్యులు కిషన్‌రెడ్డి గారే చెప్పారు. మా ముగ్గురు సభ్యులు మా ప్రయారిటీని మీ ముందు చెప్పామని చెప్పారు. మూడు పార్టీల సంఖ్య మీరు చూసారు, మిగతా పార్టీల ప్రయారిటీస్ మీరు చూసారు.

(ఈ దశలో తె.రా.స. మరియు బి.జె.పి. గౌ. సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి అభ్యంతరాలు వ్యక్తంచేయసాగారు)

MR. SPEAKER: Please sit down. Please sit down.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : మీరందరూ కలిసి ఒక డెసిషన్ తీసుకున్నారు. బిఏసీలో తీసుకున్న డెసిషన్ తప్పు, మళ్లీ ఇప్పుడు డీవియేట్ అవుతామంటే ఎట్లా? తెల్లవారే ఒక అడ్జార్న్‌మెంట్ మోషన్ ఇచ్చి, బిజినెస్ అంతా మార్చమనంటే, ఇలాగైతే సజావుగా సభ నడిచే సందర్భముండదు సార్.. దయచేసి, నిన్న ఏదైతే బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ప్రయారిటీస్ ఫిక్స్ చేసారో, ఆ ప్రయారిటీ ప్రకారం పోనివ్వండి. తెలంగాణా చర్చకు సంబంధించి వారి అభిప్రాయాలు మేము కాదనడం లేదు. సందర్భం వచ్చినప్పుడు మీరు చర్చకు అలౌ చేస్తే, డిస్కస్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ఇవాళ ఏదైతే మీరు ఫ్లడ్స్ గురించి తీసుకున్నారో, ఆ విషయాన్ని చర్చించడానికి మేము సిద్దంగా వున్నాము, ప్రభుత్వం ఆన్సర్ చెబుతుంది, దయచేసి అది టేకప్ చేయాలని కోరుతున్నాము.

(ఈ దశలో తె.రా.స. గౌ. సభ్యులు శ్రీ టి.హరీష్‌రావు గారు తమ స్థానం వద్ద నిలబడి అధికార పక్షంలోని తెలంగాణా ప్రాంతపు గౌ. సభ్యుల వైపు చూస్తూ "తెలంగాణా ప్రాంతపు కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లారా! మీరు పట్టించుకోరా, మీరు స్పందిస్తారా, లేదా?" అని అనడంతో అధికార పక్ష సభ్యులు కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో సభకు అంతరాయం)

MR. SPEAKER: Please relax. Harish Rao garu, please relax. Don't get emotional. This is not a place to get emotional. Otherwise, everyone can get emotional. No, that is not correct. Please resume your seats.

(ఈ దశలో తె.రా.స. గౌ. సభ్యులు శ్రీ టి.హరీష్‌రావు మరియు అధికార పక్ష గౌ. సభ్యులు శ్రీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గార్లు తమ స్థానాల వద్ద నిలబడి వాగ్వాదానికి దిగడంతో సభకు అంతరాయం.)

Harish Rao garu, please control your temper. No. I cannot give the mike to you when you are in that emotional state. Please sit down. Please relax. I will give you the mike. Please relax.

(Interruptions)

No, you cannot try to pull the mike. You cannot do that. Please sit down.

(INTERRUPTIONS CONTINUED)

ఇప్పుడూ.. My request is - బయటవున్న ఉద్రిక్త వాతావరణాన్ని .. This Assembly should not get aggravated. Let us be very clear.

(Interruptions)

MR. SPEAKER: Please sit down. Please sit down. Please resume your seats. Please resume your seats. ఈ అసెంబ్లీ బయటున్న సిట్యువేషన్‌ని చల్లార్చేందుకు ప్రయత్నం చేయాలి. దాన్ని aggravate చేసేదానికి ప్రయత్నం చేయొద్దండీ. No. No. మనం తీసుకునే నిర్ణయాలు, మనం చేయాల్సిన చర్చలు శాంతియుతంగా వుండేందుకు చేయాల్సిన అవసరం ఖచ్చితంగా వుంది...

శ్రీ టి. హరీష్‌రావు : తెలంగాణా మీద ఒక్క తీర్మానం చేయమనండి. (మైకు లేకుండా)

MR. SPEAKER: This is not the way. I request you to co-operate with the Chair to run the business of the House. ఇప్పుడూ.. నేను నడవాల్సింది బిఏసీ నిర్ణయాలను బట్టి. బిఏసీ నిర్ణయాల్లో స్పష్టంగా తెలియజేసారు. ప్రభుత్వం వారి ఒపీనియన్ చెప్పారు, అపోజిషన్ వారు స్పష్టంగా వారి ఒపీనియన్ బిఏసీలో తెలియజేసారు. మళ్లా మీ ఒపీనియన్ మీరు చెబుతున్నారు.

ఉ.11.30

I request you to co.operate in the Business of the House. మీరు కావాలంటే, మళ్లా మీ ఒపీనియన్ చెప్పండి. ప్లీజ్ సిడౌన్.

శ్రీ ఈటెల రాజేందర్ : మా అభిప్రాయాన్ని చెప్పనివ్వండి సార్.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్ : చెప్పండి రాజేందర్ గారు, మిగిలిన సభ్యులు దయచేసి కూర్చోండి.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, నేను ఈ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించదలచుకున్నాను. ఈరోజు ఈ 10 జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలుగానీ.. ఈ అగ్నిగుండాన్నిగానీ.. ఆపాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద లేదా? మేము నిన్న బీఏసీలో కూడా స్పష్టంగా చెప్పాము. ఇక్కడ సంఖ్య కాదు ఇంపార్టెంటు, నాలుగు కోట్ల మంది ప్రజల ఓట్లతోటి ఇక్కడున్న అన్ని పార్టీల వాళ్లం కూడా ఓట్లేపించుకున్నాం. మీరది మర్చిపోతున్నారు. మీరు గనుక ఈ తీర్మానం ప్రవేశపెట్టకపోతే, రేపు తెలంగాణా పల్లెల్లో తిరగనివ్వరన్న సత్యాన్ని మరిచిపోవద్దని హెచ్చరిస్తున్నాం.

MR.SPEAKER: We will go into the subject of drought and floods.

శ్రీ ఈటెల రాజేందర్ : ఈ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే, ఏకవాక్య తీర్మానంతోటి .... (ఈ సందర్భంలో మైక్ కట్ అయ్యింది.)

శ్రీ టి.హరీష్‌రావు : సార్.. సార్..

MR.SPEAKER: Now the discussion on drought and floods.

శ్రీ టి.హరీష్ రావు : సార్.. మేం ఒక తీర్మానం కావాలని అడుగుతున్నాం సార్..

MR.SPEAKER: I have given an opportunity to your leader, please sit-down. Now Short discussion on drought and floods.

శ్రీ టి.హరీష్ రావు : మేము ఒక తీర్మానం కావాలని అడుగుతున్నాం సార్.

(ఈ సందర్భంలో టి.ఆర్.యస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ సీట్లను విడిచి, స్పీకర్ పోడియంవద్దకు దూసుకొని వచ్చి, ప్రాణాలైనా అర్పిస్తాం తెలంగాణా సాధిస్తాం అని నినాధాలు చేస్తూ, సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

MR.SPEAKER: I cannot run the House like this. The House is adjourned to meet again tomorrow at 9.00 a.m

(The House then adjourned at 11.33 AM to meet again at 09.00 AM on Wednesday, 9th December, 2009).